అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 31, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :278 | పేజీలు :05

కీలక భేటీ

- జనవరి 4న మంత్రివర్గ సమావేశం
- రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు బదిలీపై చర్చ !
- కొత్త రేషన్ కార్డులపై కేబినెట్ నిర్ణయం
- కొత్త టూరిజం పాలసీకి ఆమోద ముద్ర
- టీటీడీ తరహాలో యాదాద్రి బోర్డు

03

క్వింటాల్‌కు రూ. 1000

- మరిపెడ గోదాంలో గోల్ మాల్
- అక్రమాలకు అడ్డాగా మారిన ఎల్ఎస్ పాయింట్
- రేషన్ డీలర్లకు సరఫరా చేసే సన్నబియ్యంలో కమీషన్
- ప్రతి నెలా లక్షల్లో సిబ్బంది అక్రమార్జన
- హమాలీల నుంచి అధికారుల వరకు పంపకాలు
- తహసీల్దార్ తనిఖీలో బయటపడిన అవినీతి బాగోతం

04

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సతీశ్‌బాబు

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పరకాల వార్డు కౌన్సిలర్ చందుపట్ల సుజాతసాయి

03

అక్షర దర్బార్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాజేందర్ రెడ్డి

సంచలనం అక్షరదర్బార్

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- అక్షరదర్బార్ - 2025 క్యాలెండర్ ఆవిష్కరణ
- పత్రిక యాజమాన్యం, పాఠకులకు శుభాకాంక్షలు

డిజిటల్ మీడియా రంగంలో అక్షరదర్బార్ తెలుగు దినపత్రిక సంచలనమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండలోని క్యాంప్ కార్యాలయంలో అక్షరదర్బార్ - 2025 న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ మీడియా వేగంతో, ప్రింట్ మీడియా విశ్వసనీయతో పోటీపడుతూ ఎప్పటి వార్తలు అప్పుడే అందిస్తూ, ప్రజా సమస్యలను వెలికితీస్తూ ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోందన్నారు. భవిష్యత్‌లో మరింత వేగంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా అక్షరదర్బార్ యాజమాన్యంతో పాటు సిబ్బంది, పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణలో పత్రిక ప్రతినిధులు సర్వేశ్ దూదికట్ల, వంగాల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, ఐలి విజయ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులున్నారు.

–అక్షరదర్బార్, హన్మకొండ

05

అభివృద్ధి పనులకు రూ. 5.98 కోట్లు

- సీఎస్ఆర్ నిధులతో కొత్త బిల్డింగ్ నిర్మాణం
- కృష్ణకాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హైస్కూల్‌కు మహర్దశ
- మాట నిలుపుకున్న కొండా దంపతులు

07

ఆగాల్సిందే..

- కేటీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్
- హైకోర్టులో ముగిసిన వాదనలు
- ఫార్ములా-ఈ రేస్ కేసులో కోర్టు నిర్ణయం

03

హౌసింగ్‌లో మళ్లీ పీడీలు!

02

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సర్కార్ స్పెషల్ ఫోకస్
- లబ్ధిదారుల ఎంపిక కోసం కొనసాగుతున్న సర్వే
- గృహ నిర్మాణ సంస్థకు పర్యవేక్షణ బాధ్యతలు
- నోడల్ ఆఫీసర్ల స్థానంలో ప్రాజెక్టు డైరెక్టర్లు
- ఇప్పటికే జిల్లాకు ఒక పీడీ నియామకం
- దశలవారీగా హౌసింగ్ కు వస్తున్న డీఈలు, ఏఈలు

ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంతో గృహ నిర్మాణ సంస్థ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది. గత ప్రభుత్వం ఈ సంస్థ నుంచి ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యూటేషన్ పై పంపిన ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులు తాజాగా మాత్ర సంస్థకు తిరిగి వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థలో మరోసారి ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) వ్యవస్థను తెరపైకి తెచ్చింది. ఈ క్రమంలో జిల్లాకో పీడీని నియమిస్తూ కొద్ది రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలో ఒక్కో పీడీ బాధ్యతలు కూడా చేపట్టారు. వీరికి తోడు ఆయా జిల్లాకు ప్రభుత్వం దశలవారీగా ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (డీజీపీ), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)లను నియమిస్తుంది. ఇప్పటికే జిల్లాల్లో డీఈఈ, ఏఈలు కొందరు విధుల్లో చేరారు.

–అక్షరదర్బార్, హనుమకొండ

మంగళవారం
31.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అభివృద్ధి పనులకు రూ. 5.98 కోట్లు

- సీఎస్ఆర్ నిధులతో కొత్త బిల్డింగ్ నిర్మాణం
- కృష్ణకాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హైస్కూల్‌కు మహర్దశ
- మాట నిలుపుకున్న కొండా దంపతులు
- మంత్రి సురేఖ చొరవతో సాకారమవనున్న విద్యార్థుల కల

పాఠశాలలో సమస్యలను తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్ స్టేషన్ రోడ్‌లోని కృష్ణ కాలనీలో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హైస్కూల్‌కు మహర్దశ పట్టనుంది. మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళీధర్ రావు ప్రత్యేక చొరవతో త్వరలో నూతన బిల్డింగ్ కాంప్లెక్స్ రూపుదిద్దుకోనుంది. గత ఆగస్టు నెలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్‌ను తనిఖీ చేసిన మురళీధర్ రావు 70 ఏళ్ళకుపైగా సేవలందిస్తూ వస్తున్న ఆ విద్యాలయాలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. గోడలు, తరగతి గదులు మన్నికను కోల్పోయి, పెచ్చులూడి, వర్షపు నీటి నిల్వతో దుస్థితికి చేరుకున్న తీరును, విద్యార్థుల పడుతున్న బాధలను స్వయంగా తెలుసుకున్నారు. పాత బిల్డింగ్ స్థానంలో నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టి, విద్యార్థులను కష్టాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ స్వయంగా దృష్టి సారించి, కార్యాచరణను ప్రారంభించారు. ఇందుకు అవసరమైన నిధులను పీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్‌బులిటీ) ద్వారా సమీకరించి, త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ. 4.5 కోట్లు, హైస్కూల్ నిర్మాణానికి రూ.1.48 కోట్లతో మొత్తం రూ. 5.98 కోట్లతో నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ మేరకు తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ (TGEWIDC) అంచనా ప్రణాళికలను సిద్ధం చేసింది. సీఎస్ఆర్ నిధులను సమీకరించిన వెంటనే నూతన బిల్డింగ్ నిర్మాణ పనులు ప్రారంభంకానున్నాయి.

హర్షాతిరేకం

కొత్త బిల్డింగ్ నిర్మాణంతో తమ సమస్యలు తీరనుండటంతో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ విద్యార్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇచ్చిన మాటకు కట్టుబడి నాలుగు నెలల్లోనే నూతన బిల్డింగ్ నిర్మాణానికి కృషి చేసి, తమ కలను సాకారం చేసిన మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు, మంత్రి సురేఖ దంపతులకు విద్యార్థులు, వరంగల్ తూర్పు ప్రజలు రుణపడి వుంటారని వారంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నూతన బిల్డింగ్ నిర్మాణం దిశగా కార్యాచరణను వేగవంతం చేసినందుకు ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శరదృతి, హైస్కూల్ హెచ్ఎం అశోక్ కుమార్ సెక్రటేరియట్‌లో మంత్రి కొండా సురేఖను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంతో పాటు, జిల్లా సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూనే వుంటామని మంత్రి సురేఖ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్‌ను అత్యద్భుతంగా తీర్చిదిద్దే దిశగా పట్టుబట్టి ఒక్కో అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడుతూ, వరంగల్ ఖ్యాతి విశ్వవ్యాప్తం అయ్యేలా శ్రమిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

మరిన్ని విజయాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకాంక్ష

అక్షరదర్బార్, హనుమకొండ : ఆంగ్ల నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అన్ని తరగతుల విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని, నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించాలని చెప్పారు. రానున్న కొత్త సంవత్సరం 2025లో హనుమకొండ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరి సహకారంతో మరింత ముందుకు తీసుకు వెళ్ళేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అభివృద్ధిలో జిల్లా ప్రజలందరూ సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

హౌసింగ్ లో మళ్లీ పీడీలు!

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సర్కార్ స్పెషల్ ఫోకస్
- లబ్ధిదారుల ఎంపికకు కొనసాగుతున్న సర్వే
- గృహ నిర్మాణ సంస్థకు పర్యవేక్షణ బాధ్యతలు
- నోడల్ ఆఫీసర్ల స్థానంలో ప్రాజెక్టు డైరెక్టర్లు
- ఇప్పటికే జిల్లాకు ఒక పీడీ నియామకం
- దశలవారీగా హౌసింగ్ కు వస్తున్న డీఈలు, ఏఈలు

- స్పెషల్ ఫోకస్

అక్షరదర్బార్, హనుమకొండ: ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంతో గృహ నిర్మాణ సంస్థ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది. గత ప్రభుత్వం ఈ సంస్థ నుంచి ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యూటేషన్ పై పంపిన ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులు తాజాగా మాతృ సంస్థకు తిరిగి వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థలో మరోసారి ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) వ్యవస్థను తెరపైకి తెచ్చింది. ఈ క్రమంలో జిల్లాకో పీడీని నియమిస్తూ కొద్ది రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలో ఒక్కో పీడీ బాధ్యతలు కూడా చేపట్టారు. వీరికి తోడు ఆయా జిల్లాకు ప్రభుత్వం దశలవారీగా ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (డీజీపీ), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)లను నియమిస్తుంది. ఇప్పటికే జిల్లాల్లో డీఈఈ, ఏఈలు కొందరు విధుల్లో చేరారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే గ్రామ పంచాయతీ, వార్డు, డివిజన్ స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను నియమించింది. తాజాగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది. ఈ క్రమంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తుల ప్రకారం అధికారులు కొద్దిరోజుల నుంచి సర్వే నిర్వహిస్తున్నారు. సాధ్యమైనంత త్వరగా సర్వేను పూర్తి చేసి లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే దిశగా సర్కారు ముందుకు వెళుతుంది. మొదటి విడత సొంత జాగా ఉండి ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.ఐదు లక్షల చెల్లింపులు జరుపనున్నట్లు ప్రకటించింది. ఇదే సమయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించేందుకూ కసరత్తు చేస్తుంది. పనుల పర్యవేక్షణ, బిల్లు చెల్లింపుల కోసం గృహ నిర్మాణ సంస్థలో అధికారులను నియమిస్తుంది. గతంలో డిప్యూటేషన్ పై గృహ నిర్మాణ సంస్థ నుంచి ఇతర శాఖలకు వెళ్లిన ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులను ఆయా జిల్లాలో పీడీ, డీఈఈ, ఏఈ, ఇతర స్థాయిల్లో తిరిగి హౌసింగ్ లో నియమిస్తుంది. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లాకో పీడీ నియామకం జరిగింది. వీరికి తోడు కొన్ని జిల్లాలకు డీఈఈలు, ఏఈలు కూడా వచ్చారు.

- మారిన వ్యవస్థ

గృహ నిర్మాణ సంస్థలో ప్రభుత్వాలు మారుతున్న కొద్దీ వ్యవస్థ మారుతున్నట్లు కనపడుతుంది. గతంలో గృహ నిర్మాణ సంస్థలో ఆయా జిల్లా స్థాయిలో జిల్లా మేనేజర్ (డీఎం) వ్యవస్థ ఉండేది. ఆ తర్వాత డీఎం స్థానంలో ప్రాజెక్టు డైరెక్టర్ వ్యవస్థ అమల్లోకి వచ్చింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పిడి వ్యవస్థ స్థానంలో పీడీ వ్యవస్థ స్థానంలో నోడల్ ఆఫీసర్ 2 బీహెచ్ కే వ్యవస్థను ఉనికిలోకి తెచ్చింది. అంతేకాదు గృహ నిర్మాణ సంస్థలోని ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులను డిప్యూటేషన్ పై ఇతర శాఖలకు పంపింది. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నేపద్యంలో గత ప్రభుత్వం ఇతర శాఖలకు డిప్యూటేషన్ పై పంపిన హౌసింగ్ ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులను తిరిగి హౌసింగ్ సంస్థకు తీసుకొస్తుంది. ఈ క్రమంలో తాజాగా మళ్లీ హౌసింగ్ లో నోడల్ ఆఫీసర్ స్థానంలో మళ్లీ పీడీ వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. కొద్ది రోజుల క్రితం జిల్లాకు ఒక పీడీని నియమించింది. హనుమకొండ జిల్లా పీడీగా రాజేందర్, మహబూబాబాద్ జిల్లా పీడీగా జి సిద్ధార్థ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పీడీగా ఎల్ లోకిలాల్, ములుగు జిల్లా పీడీగా ఎస్ సూర్యనారాయణ, జనగామ జిల్లా పీడీగా ఏ మాతృనాయక్, వరంగల్ జిల్లా పీడీగా వి గణపతి నియమితులయ్యారు. ఈ పీడీలు గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో గృహ నిర్మాణ సంస్థలో వివిధ స్థాయిల్లో పనిచేశారు.

- జనవరి 4న మంత్రివర్గ సమావేశం
- రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు బదిలీపై చర్చ !
- కొత్త రేషన్ కార్డులపై కేబినెట్ నిర్ణయం
- కొత్త టూరిజం పాలసీకి ఆమోద ముద్ర
- టీటీడీ తరహాలో యాదాద్రి బోర్డు

కేబినెట్ కీలక భేటీ

అక్షరదర్బార్, హైదరాబాద్: జనవరి 4న సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు బదిలీపై చర్చించనున్నట్లు సమాచారం. రైతు భరోసాకు అర్హతలు, కొత్త విధివిధానాలతోపాటు భూమి లేని పేదలను గుర్తించడం తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. డిసెంబరు 30నే మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినప్పటికీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే.

ఆదాయ పరిమితిపై నిర్ణయం !

కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ ధరలతో ఇసుక, సిమెంట్, స్టీలు తదితర ముడి సరుకులు సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చకు రానున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది.

వీటితోపాటు కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై నిర్ణయాలు తీసుకునే చాన్స్ ఉన్నట్లు సమాచారం.

టీటీడీ తరహాలో యాదాద్రి బోర్డు

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలకమండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీలోనూ చర్చించిన సంగతి తెలిసిందే. ఇవేకాక మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.

ఆగాల్సిందే..

- కేటీఆర్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్
- హైకోర్టులో ముగిసిన వాదనలు
- ఫార్ములా-ఈ రేస్ కేసులో కోర్టు నిర్ణయం

అక్షరదర్బార్, హైదరాబాద్: ఫార్ములా–ఈ రేస్ కేసులో ఏసీబీ దాఖలు చేసిన కేసును క్వాష్ చేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ఏసీబీకి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తీర్పు వచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశించింది. గతంలో కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. ఫార్ములా ఈ–కారు రేసింగ్ కేసులో తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. కేటీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు.

నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు

ఆ తర్వాత ఏసీబీ తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. రేసు వ్యవహారంలో ఒప్పందం జరుగక ముందే చెల్లింపులు చేశారని.. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46కోట్లు చెల్లించినట్లుగా చెప్పారు. రేసింగ్ వ్యవహారంలో సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేసినట్లుగా ఏజీ కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా కేసు విచారణ ఏ దశలో ఉందని కోర్టు ఏజీని ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. విచారణ జరిపితే అన్ని ఆధారాలు బయటపడుతాయని చెప్పారు. ఇప్పటికే ఫిర్యాదుదారుడైన దాన కిశోర్ వాంగ్మూలం నమోదు చేశామని ఏజీ చెప్పారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా? అని ప్రశ్నించింది. అయితే, ఎవరూ పిటిషన్లు దాఖలు చేయలేదని ఏజీ కోర్టుకు వివరించారు.

ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు : నూతన సంవత్సరంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం వారు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధితో పాటు పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా 2025లో ముందుకు సాగుతామని తెలిపారు.

తిలక్ బాబుకు అశ్రునివాళి..

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట నవ తెలంగాణ విలేకరి బాల్నే తిలక్ బాబు(53) సోమవారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. కాగా తిలక్ బాబు పార్థివ దేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షుడు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ఢీంబాయ్ టీవీ న్యూస్ సీఈవో వేముల సదానందం నేత, మన తెలంగాణ స్పెషల్ కరస్పాండెంట్, టీయూడబ్ల్యూజే ఐజేయూ జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, వార్త దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి చెరుకు వేణు ప్రసాద్, వన్ ఇండియా వరంగల్ జిల్లా ప్రతినిధి బండారి ప్రమోద్ కుమార్,టీయూడబ్ల్యూజే(143) రాష్ట్ర నాయకుడు లెనిన్, నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ దయాసాగర్, సీనియర్ జర్నలిస్ట్ సోమ నర్సయ్య, ఐజేయూ నాయకుడు మధు, గుంటి విద్యాసాగర్, తహసీల్దార్ సత్యనారాయణ, సీఐ రంజిత్ రావు, ఎస్ఐలు పరమేశ్వర్, ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ, వేజ్ బోర్డు మెంబర్ చంద్రప్రకాష్, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్ నివాళులర్పించారు.

జర్నలిస్టు తిలక్ బాబు పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

బాలాజీ డిగ్రీ కళాశాలలో కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ రామరాజు

'బాలాజీ' లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

అక్షర దర్బార్, నర్సంపేట : ప్రతి సంవత్సరం కొత్త క్యాలెండర్ మన జీవితంలోకి వస్తుందని, అనేక ఆశలు, ఆశయాలతో, చేరుకోవాల్సిన గమ్యాలు ఏర్పడుతాయని వాటికి అనుగుణంగా నూతనోత్సాహంతో పని చేయాలని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. 2024 మంగళవారం బాలాజీ టెక్నో స్కూల్లో న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. 2024లో పాఠశాల సాధించిన ఘనవిజయాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డాన్సులు, ఉపన్యాసాలు, ఆట పాటలతో అలరించారు. అనంతరం ఉత్తమ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎండీ రియాజుద్దీన్, క్రాంతి కుమార్, ప్రదీప్, భవానీ చంద్ పాల్గొన్నారు.

అక్షర ది స్కూల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బాలాజీలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అన్నదానంలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

అయ్యప్ప ఆలయంలో అన్నదానం..

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం పట్టణానికి చెందిన కూరగాయల వ్యాపారి, మార్కెట్ మాజీ గౌరవ అధ్యక్షులు వనం రాజేందర్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కానుగుల గోపీనాథ్, సంఘ పురుషోత్తం, చెట్ల రజనీకాంత్, వీర్ల విజయ్, కక్కు రాజు, కుక్కల శ్రీధర్ ,ఆకుల కుమారస్వామి, ఆలయ చైర్మన్ దేశపతి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

తొర్రూరు ఎస్సై ఉపేందర్

అక్షర దర్బార్,తొర్రూరు : నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...క్షేత్రస్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు, సౌండ్ సిస్టంను వినియోగించవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపినా, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలే..

-శాయంపేట ఎస్సై పరమేష్

అక్షర దర్బార్, శాయంపేట : నూతన సంవత్సర వేడుకలను శాయంపేట మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని స్థానిక ఎస్సై పరమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్ధరాత్రి 12:30 గంటలలోపు వేడుకలను ముగించాలని ఆయన సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నారు.

మరిపెడలోని ఎంఎల్ఎస్ గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ సైదులు

క్వింటాల్ కు రూ.1000

- మరిపెడ గోదాంలో గోల్‌మాల్
- అక్రమాలకు అడ్డాగా మారిన ఎల్ఎస్ పాయింట్
- రేషన్ డీలర్లకు సరఫరా చేసే సన్నబియ్యంలో కమీషన్
- ప్రతి నెలా లక్షల్లో సిబ్బంది అక్రమార్జన
- హమాలీల నుంచి అధికారుల వరకు పంపకాలు
- తహసీల్దార్ తనిఖీలో బయటపడిన అవినీతి బాగోతం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: పౌర సరఫరాలశాఖలో కొందరు అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. సిబ్బందితో కలిసి అందినకాడికి దండుకుంటున్నారు. పర్సంటేజీల లెక్కన పంచుకుంటున్నారు. ముఖ్యంగా మండల్ లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాంలు అక్రమాలకు అడ్డాగా మారిపోయాయి. అలాంటి అవినీతి బాగోతం మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండల కేంద్రంలోని గోడౌన్‌లో వెలుగుచూసింది. ఇక్కడి ఎంఎల్ఎస్ పాయింట్ కరప్షన్‌కు కేరాఫ్‌గా నిలుస్తోంది. గోదాంలో బాధ్యతలు నిర్వహిస్తున్న హమాలీలు, అధికారులు ప్రతినెల రేషన్ డీలర్లకు అందజేసే సన్న బియ్యంలో క్వింటాల్‌కు సుమారు రూ. 1000 చొప్పున రేషన్ డీలర్ల నుంచి వసూళ్లు చేస్తున్నట్లు తెలిసింది. ప్రశ్నిస్తే తాము ఎక్కడ దొరికిపోతామో అని, వేధింపులు ఉంటాయని భావించిన డీలర్లు సైలెంట్‌గా సరుకు తీసుకెళ్తున్నట్లు సమాచారం. ఇలా అక్రమార్జన ద్వారా ఈ గోడౌన్ నుంచి నెలకు లక్షల్లో ఆర్జిస్తున్నట్లు సమాచారం. గోడౌన్లో పనిచేసే హమాలీలు మొదలుకొని అధికారుల వరకు ఈ దందాలో వాటాలు పంచుకుంటున్నట్లు తెలుస్తోంది.

విచారణలో బయటడిన వైనం

మానుకోట జిల్లాలోని మరిపెడ, నర్సింహులపేట, చిన్న గూడూరు, దంతాలపల్లి నాలుగు మండలాల్లోని అన్ని రేషన్ షాపులకు మరిపెడ మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్ నుంచే నెల నెలా పీడీఎస్ రైస్ సరఫరా అవుతోంది. అయితే గోదాంలో పని చేస్తున్న కొందరు హమాలీల ద్వారా గోడౌన్ ఇన్‌చార్జి, అసిస్టెంట్ అక్రమాలకు తెరలేపినట్లు సమాచారం. చౌకధరల దుకాణ డీలర్లకు అందజేసే సన్నబియ్యంలో క్వింటాల్‌కు రూ. 1000 చొప్పున వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అవినీతి బాగోతం కాస్తా స్థానిక తహసీల్దార్ సైదులు దృష్టికి వెళ్లడంతో ఆయన మరిపెడలోని ఎంఎల్ఎస్ గోడౌన్‌ను మంగళవారం తనిఖీ చేశారు. అధికారులు, హమాలీలను విచారించి రికార్డులు పరిశీలించారు. అవినీతిపై ఆరా తీయగా ఆరోపణలు నిజమేనని తేలడం గమనార్హం. నెలనెలా రేషన్ డీలర్లకు సరఫరా చేసే సన్న బియ్యంలో వసూలు చేస్తున్నట్లు హమాలీలు అంగీకరించినట్లు సమాచారం. అయితే గోడౌన్ ఇన్‌చార్జి ఆదేశాలతోనే తాము వసూలు చేస్తున్నామని హమాలీలు, హమాలీలే వసూలు చేస్తున్నారని గోడౌన్ ఇన్‌చార్జిలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం గమనార్హం. మొత్తంగా వసూళ్లు మాత్రం వాస్తవమే అని నిర్ధారణ కావడంతో సివిల్ సప్లై అధికారులకు తహసీల్దార్ సమాచారం చేరవేసినట్లు తెలిసింది. అయితే.. గోడౌన్‌లో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

రాములుకు ఎర్రబెల్లి పరామర్శ..

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోసాని పుష్పలీల మామ పోసాని రాములు ఇటీవలే మోకాలి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా, విషయం తెలుసుకొని మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

మండలిపై చిన్న చూపు తగదు

అక్షర దర్బార్, హైదరాబాద్: శాసన మండలిని చిన్నచూపు చూడటం తగదని మండలి బీఆర్ఎస్ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలిపే అవకాశం మండలికి కల్పించకపోవడంపై స్వదస్తూరితో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగలేఖ రాశారు. దేశానికి విశిష్ట సేవలు అందించిన మన్మోహన్ సేవలను శ్లాఘించి స్మరించి సగౌరవమైన సంతాపం తెలిపే చాన్స్ మండలికి కలిగించకపోవడం బాధాకరం, విచారకరం అని పేర్కొన్నారు. పెద్దల సభకు సుదీర్ఘ కాలం పని చేసిన మన్మోహన్‌కు రాష్ట్రంలోని పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేదని వెల్లడించారు. ఇది తన అభిప్రాయం కాదని శాసనమండలి హృదయ వేదనని తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదని లేఖలో పేర్కొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీవిరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ యాటకాల సుధాకర్ ను ఎస్పీ సన్మానించారు. గత 41 ఏళ్లుగా పోలీస్ శాఖలో పనిచేసి సేవలు అందించడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ నగేష్, జిల్లా పోలీస్ అధికార సంఘం నేత యాదిరెడ్డి పాల్గొన్నారు.

అక్షర దర్బార్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ

సంచలనం అక్షర దర్బార్

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- అక్షరదర్బార్ - 2025 క్యాలెండర్ ఆవిష్కరణ
- పత్రిక యాజమాన్యం, పాఠకులకు శుభాకాంక్షలు

అక్షరదర్బార్, హన్మకొండ: డిజిటల్ మీడియా రంగంలో అక్షరదర్బార్ తెలుగు దినపత్రిక సంచలనమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండలోని క్యాంప్ కార్యాలయంలో అక్షరదర్బార్ – 2025 న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ మీడియా వేగంతో, ప్రింట్ మీడియా విశ్వసనీయతతో పోటీపడుతూ ఎప్పటి వార్తలు అప్పుడే అందిస్తూ, ప్రజా సమస్యలను వెలికితీస్తూ ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోందన్నారు. భవిష్యత్‌లో మరింత వేగంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా అక్షరదర్బార్ యాజమాన్యంతో పాటు సిబ్బంది, పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణలో పత్రిక ప్రతినిధులు సర్వేశ్ దూదికట్ల, వంగాల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, ఐలి విజయ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులున్నారు.

రేవూరి శుభాకాంక్షలు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అక్షరదర్బార్ యాజమన్యానికి, పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం అగ్రంపహాడ్‌లో అక్షరదర్బార్ న్యూ ఇయర్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి, రాజేశ్వర్‌రావు, తుమ్మనపెల్లి శ్రీను, రాజు ఉన్నారు.

సంచలనం : సోద అనిత రామకృష్ణ

పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోద అనిత రామకృష్ణ హన్మకొండలోని తన నివాసంలో అక్షరదర్బార్ న్యూ ఇయర్ క్యాలెండర్లను ఆవిష్కరించి పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. నిత్య నూతనంగా వెలువడుతూ అనతి కాలంలోనే అశేష పాఠకుల ఆదరణ పొందడం గొప్ప విషయం అన్నారు. ఓరుగల్లు డిజటల్ మీడియాలో అక్షరదర్బార్ ఓ సంచలనం అని కొనియాడారు.

పరకాల ఏసీపీ సతీష్ బాబు శుభాకాంక్షలు

పరకాలలోని తన కార్యాలయంలో ఏసీపీ సతీష్‌బాబు, దామెర ఎస్సై అశోక్ అక్షరదర్బార్ న్యూఇయర్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. సంస్థ యాజమాన్యానికి, పాఠకులకు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పరకాల మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతిరెడ్డి హన్మకొండలో క్యాలెండర్లను ఆవిష్కరించారు.

క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న పరకాల ఏసీపీ

అక్షర దర్బార్ క్యాలెండర్ ఆవిష్కరించిన 15 వార్డ్ కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి.

సమర్ధవంతంగా డ్రోన్ సర్వే

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
- యూజీడీడీపీఆర్ కోసం కొనసాగుతున్న డ్రోన్ సర్వే పురోగతిపై ఆరా

అక్షరదర్బార్, వరంగల్: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడి) ఏర్పాటు కోసం నిర్వహిస్తున్న డ్రోన్ సర్వే సమర్ధవంతంగా పూర్తి చేయాలని వరంగల్ బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యూజీడి ఏర్పాటు కోసం కన్సల్టెంట్ లు, ఎన్ కే బిల్డ్ కాన్ శుభ్ కన్సల్టెంట్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్ కు సర్వే తీరును వివరిస్తూ వరంగల్ లోని 2 ఏరియాల్లో, హనుమకొండలోని 5 ప్రాంతాల్లో సర్వేను పూర్తి చేయాల్సి ఉందని, మూడు జోన్ లలో సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ సర్వే నిర్వహించు ప్రాంతాల్లో బల్దియాకు చెందిన టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ ప్రైవేటు భూములను గుర్తించి భూ సేకరణకు గల అవకాశాలు పరిశీలించాలని, నాగారం చెరువు, భద్రకాళి చెరువు, కోట చెరువు, హసన్ పర్తి చెరువు, కొత్తచెరువు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్థానికంగా ఉన్న పరిస్థితులు నివేదించాలని, మార్చిలోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించిన నేపథ్యంలో డ్రోన్ సర్వేను వారంలోగా పూర్తి చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈఈలు మహేందర్, సంతోష్ బాబు, ఏసిపిలు ఏర్షాద్, రజిత, డిఈలు కార్తీక్ రెడ్డి, రవి కిరణ్, శ్యామ్ మోహన్ తో పాటు కన్సల్టెంట్ ప్రతినిధులు సందీప్, తివారీ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న బల్దియా కమిషనర్ అశ్విని

రాహుల్ వియత్నాం పర్యటనలో
ఆశ్చర్యమేమి లేదు

- కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అక్షర దర్బార్, హైదరాబాద్: మాజీ పీఎం మన్మోహన్‌సింగ్ మృతిపై దేశం మొత్తం విషాదంలో ఉన్నప్పుడు రాహుల్‌గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లడంలో ఆశ్చర్యమేమి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మహనీయులను అవమానపరచడం అని ఆరోపించారు. ఎక్స్ వేదికగా కాంగ్రెస్‌పై మంగళవారం మండిపడ్డారు. కాంగ్రెస్, దేశం కోసం జీవితాంతం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానపరచడం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉందన్నారు. మాజీ పీఎం పీవీ నరసింహారావుకి కాంగ్రెస్ చేసిన అవమానాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని పేర్కొన్నారు. కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన తెలంగాణలో పట్టెడన్నం కోసం పసి బిడ్డల ఆర్తనాదాలేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులు.. నేడు గుప్పెడన్నం కోసం గుండెలవిసేలా రోదించడమా అని ఆందోళన వ్యక్తం చేశారు. సిగ్గు సిగ్గు అని.. ఇది పాలకుల పాపం.. విద్యార్థులకు శాపం అని ఆవేదన వ్యక్తం చేశారు.

కేటీఆర్ పశ్చాత్తాత పడాలి
ఎంపీ చామల

అక్షర దర్బార్, హైదరాబాద్ : కొత్త ఏడాదిలోనైనా మాజీ మంత్రి కేటీఆర్‌కు బుద్ధి రావాలని, పదేండ్ల మోసాలపై పశ్చాతాప పడాలని ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ నిజాలు ఒప్పుకోవాలన్నారు. పదేండ్ల పాటు రైతులు, నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ట్రీడీ అనే పేరుతో కేటీఆర్ కాంగ్రెస్ పాలనపై వ్యంగ్యంగా ట్వీట్ చేయడం సరికాదన్నారు.